ప్రజాశక్తి

బుధవారం 29 అక్టోబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

చీరాల, వాడరేవులో 10 అడుగులు ముందుకొచ్చిన సముద్రం

ఒంగోలులో బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద చెరువును తలపిస్తున్న రోడ్డు

ముంచెత్తిన మొంథా

- తుపాన్ ప్రభావం తీవ్రం
- అంధకారంలో బాపట్ల జిల్లా
- మునిగిన ఒంగోలు నగరం
- పంటలు నీటిపాలు..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల జిల్లా

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో తీవ్ర ప్రభావం చూపింది. మంగళవారం భారీ వర్షాలు కురిశాయి. జనం ఇళ్లలో నుంచి బయటకు రాలేకపోయారు. మధ్యాహ్నం నుంచి ఈదురగాలులు వీచాయి. ఒంగోలు నగరం జలమయమైంది. తుపాన్ ప్రభావంతో బాపట్ల జిల్లా మొత్తం అంధకారమైంది. అధిక వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి 9 గంటల నుంచి రాత్రి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాపట్ల కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మంగళవారం ప్రకటించారు. రెండు జిల్లాల్లో మంగళవారం రాత్రి 7 గంటల నుంచి జాతీయ రహదారులపై భారీ వాహనాలను నిలిపేశారు.

భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రోడ్లు దెబ్బతింటున్నాయి. విద్యుత్ సరఫరాలోనూ అంతరాయాలు ▶ 2లో

గుండ్లకమ్మ ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తడంతో ప్రవహిస్తున్న నీరు

బాపట్ల, హైదరిపేటలోని నల్లమడ కాల్వను పరిశీలిస్తున్న దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి, ఏపీ చేనేత జౌళి శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియ, కలెక్టర్ వినోద్‌కుమార్

దోర్నాలలో నీటమునిగిన బొప్పాయి పంట

ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు

- మరో రెండు రోజులు సమన్వయంతో పనిచేయాలి
- 65 పునరావాస కేంద్రాలు ఏర్పాటు
- తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు
- ప్రెస్‌మీట్‌లో మంత్రి స్వామి

మాట్లాడుతున్న మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన వర్షాల దష్ట్యా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ శాఖలను సమన్వయం చేస్తూ 24 గంటలూ పనిచేసేలా ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్ ద్వారా జిల్లా యంత్రాంగం పనిచేస్తున్న తీరును కలెక్టర్ పి.రాజాబాబు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. అనంతరం తుపాన్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అధికారులతో సమీక్షించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి డిబివి.స్వామి మాట్లాడుతూ గత తొమ్మిది రోజుల నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలను అభినందించారు. మరో రెండు రోజుల పాటు ఇదే స్ఫూర్తితో, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని మంత్రి కోరారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 65 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి.. 2900 మందిని తరలించినట్లు మంత్రి తెలిపారు. వీరికి అవసరమైన అల్పాహారం, భోజనం, ఇతర సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితిని అధికారులు నిరంతరం నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు. ఎలాంటి ప్రాణనష్టం జరగరాదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైతం సచివాలయం లోని ఆర్‌టిజిఎస్ సెంటర్ నుంచి మంత్రులు, ప్రజా ప్రతినిధులతో పాటు ▶ 2లో

హైవేపై వాహనాలకు ఆంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల మేరకు, మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాల ప్రభావం ఉండే జిల్లాల్లో ప్రజల భద్రతను దష్టిలో ఉంచుకొని కొన్ని అత్యవసర చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారులపై ప్రయాణించే భారీ వాహనాల రాకపోకలను మంగళవారం రాత్రి ఏడు గంటల నుండి నిలిపివేశారు. అన్ని జాతీయ రహదారులు మరియు రాష్ట్ర హైవేల్లో ప్రైవేటు మరియు వాణిజ్య వాహనాల ప్రయాణం నిషేధించారు.

జెసిబితో డివైడర్‌ను తొలగించే చర్యలు చేపట్టిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు నగరం జలమయం ▶ 8లో

ప్రమాదకరంగా భైరవకోన జలపాతం

ప్రజాశక్తి-సిఎస్‌పురం : తుఫాను ప్రభావంతో ప్రముఖ పుణ్యాక్షేత్రమైన భైరవకోనలోని జలపాతం ప్రమాదకరంగా మారిందని సిఐ భీమానాయక్ తెలిపారు. జలపాతం ఉధృతంగా ప్రవహిస్తున్నదని దయచేసి భక్తులు పర్యాటకులు ఎవరూ తుఫాను ప్రభావం తగ్గేంతవరకు భైరవకోనకు రావొద్దన్నారు.

ముంచెత్తిన 'మొంథా'

(మొదటిపేజీ తరువాయి)

కలుగుతున్నాయి. గాలులకు కరెంటు తీగలు తెగిపోయి అక్కడక్కడా సరఫరాలో ఇబ్బందులు వస్తున్నాయి. వెంటనే సిబ్బంది అప్రమత్తమై పునరుద్ధరిస్తున్నారు. వర్షాలకు పంటలు మునుగుతున్నాయి. పశ్చిమ ప్రాంతంలో మిర్చి, బొప్పాయి, పత్తి తోటలు నీటమునుగుతున్నాయి. మొక్కలు వర్షపునీటిలో తేలాడుతున్నాయి. దోర్నాల ప్రాంతంలో మిర్చి, పత్తి తోటలు నీటమునిగాయి. తీరప్రాంతాల్లోనూ పంటలకు నష్టం తప్పదు. సజ్జ కంకిదశలో ఉంది. దీనికి వర్షం బాగా నష్టం కలిగిస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక యంత్రాంగం పూర్తి అప్రమత్తతతోనే ఉంది. మంత్రి డోలావీరాంజనేయస్వామి, జిల్లాకు వచ్చిన ప్రత్యేక అధికారి కోన శశిధర్ శింగరాయకొండ మండలం, ఊళ్లపాలెం తీర ప్రాంతాల్లో పర్యటించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తిరిగి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. అధికారులు మండలాల్లో పర్యటించి అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. కలెక్టర్లు, ఎస్పీలు యంత్రాంగాన్ని పూర్తి అప్రమత్తం చేశారు. ఆర్డీవోలు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఉన్నతాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తీరప్రాంతాల్లో రెండు మండలాలకు ఒక డీఎస్పీని పర్యవేక్షణ కోసం నియమించారు. ఎమ్మెల్యేలూ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఒంగోలులో సుజాతనగర్‌లో పర్యటించారు. సహాయక చర్యలపై నిరంతరం దృష్టి సారించారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గంలో పర్యటించారు. ఇక జోనల్ అధికారిగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి ఆర్‌పీ సిసోడియా జిల్లాకు చేరుకున్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు.

బాపట్ల జిల్లాలో పెనుగాలులు

తుపాన్ ప్రభావం బాపట్ల జిల్లాలో తీర ప్రాంతాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మంగళవారం నాడు భీకరమైన పెనుగాలులతో భారీ వర్షం కురిసింది. జిల్లాలో పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బుధవారం కూడా జిల్లాపై తుపాను ప్రభావం ఉంటుందని, అధిక వేగంతో గాలులు వీసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సూచించారు. జిల్లావ్యాప్తంగా మంగళవారం రాత్రి 9 గంటల నుంచి రాత్రి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ప్రకటించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి-కనిగిరి: కనిగిరి రూరల్ సెక్షన్ మాచవరం గ్రామం లో వర్షం కూ స్తంభం పడిపోగా ఎఇ డి.నవీన్ ఆధ్వర్యంలో కొత్త స్తంభం ఏర్పాటు చేసి కరెంటు సరఫరాను పునరుద్ధరించారు. యేరువారిపల్లి గ్రామంలో ట్రాన్స్ఫర్మర్ రిపేర్‌కు రాగా ఎఎల్ఎం షేక్ వలీ బాషా, షేక్ బాజీ, ఎఇ డి.నవీన్ దగ్గర ఉండి మరమ్మతులు నిర్వహించి కరెంటు సరఫరాను పునరుద్ధరించారు.

ప్రజాశక్తి-పామూరు

వర్షాలకు కంబాలదిన్నెలో ట్రాన్స్‌ఫారం కూలడంతో తాగునీటికి ఇబ్బందికరంగా ఏర్పడింది. గ్రామస్తులు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో టీడీపీ గ్రామ అధ్యక్షులు మన్నం రమణయ్య తహశీల్దార్ వాసుదేవరావు, విద్యుత్ ఏఇ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి మరమ్మతులు చేసి కూలిపోయిన ట్రాన్స్‌ఫారంను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వమే సజ్జలు కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న సజ్జలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని మండల రైతు సంఘం అధ్యక్షులు కోటగిరి శ్రీనివాసులు, వ్యవసాయశాఖ అధికారులకు కోరారు. గత పది రోజుల నుంచి వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తుండటం వల్ల ఇళ్లలో ఉన్న సజ్జలను ఆరబెట్టుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. గుంతచిన్నంపల్లిలో రైతులు పంటను ఇంటికి చేర్చుకొని ఉన్నారన్నారు. గింజల రంగు కూడా కొంతవరకు మారిపోయిందని తెలిపారు. మండల వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించి ప్రభుత్వం ద్వారా సజ్జలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కనిగిరి : కనిగిరి మండలం బొమ్మిరెడ్డిపల్లె పంచాయతీ ఎస్సీ పాలెంలో మంగళవారం వర్షం కారణంగా రాణమ్మ నివసిస్తున్న ఇల్లు కూలిపోయింది. మండల టిడిపి నాయకులు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. టిడిపి మండల అధ్యక్షుడు కొండ కృష్ణరెడ్డి రాణమ్మకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాణమ్మ కష్టసమయంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు బాలు ఓబుల్ రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, మూలే బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-సిఎస్.పురం: ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని ఆ పథకం ఏపీఓ సుబ్బారావు తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని అయ్యలూరివారి పంచాయతీలోని జినుగువారి పల్లి గ్రామంలో జరుగుతున్న ఇకెవైసి కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలందరూ ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో సమీక్షించినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి సమస్య తలెత్తినా తక్షణమే అధికారుల దష్టికి తీసుకురావాలని మంత్రి తెలిపారు. ఈ విధంగా కంట్రోల్ రూమ్ దష్టికి తీసుకువచ్చిన సమస్యలపై అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి పరిష్కరించిందన్నారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలితే వెంటనే పరిస్థితిని చక్కదిద్దినట్లు వివరించారు. ముందు జాగ్రత్తగా ప్రజలకు క్యాండిల్స్, అగ్గిపెట్టలను, ఆహార సామాగ్రిని పంపిణీ చేశామన్నారు. దురుద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాపింపచేసే వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయం ప్రామాణికంగా వాస్తవ క్షేత్రస్థాయి పరిస్థితిని జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు తెలియజేస్తుందని ప్రకటించారు. తాగునీరు, పారిశుధ్యం విషయంలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. అనివార్యమైతే కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు.

ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దు

తుపాన్ పరిస్థితులు చక్కబడే వరకు ప్రజలెవరూ ఇళ్లలో నుంచి బయటకు రావద్దని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. పునరావాస కేంద్రాలలోని ప్రజలకు, బాలింతలకు, చిన్నారులకు అవసరమైన పోషకాహారాన్ని, ఔషధాలను అందిస్తున్నట్లు తెలిపారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో మరింత నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేదన్నారు. ఫలితంగా నీళ్లు నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలెవరూ ఇళ్లలోంచి బయటకు రావద్దని, ప్రయాణాలు పెట్టుకోవద్దని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలో 30 లోతట్టు కాలనీలను గుర్తించామన్నారు. కోస్తా మండలాల్లో 10 లోతట్టు ఆవాస ప్రాంతాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రభావిత ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. మరో రెండు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 239/2022

కవలకుంట్ల వెంకటేశ్వర్లు ...వాది

వర్సెస్

పఠాన్ అన్వర్ ...ప్రతివాది

టు,

పఠాన్ అన్వర్, తండ్రి: నాగూర్‌బాష,
విద్యుత్ శాఖ ఉద్యోగి, విద్యుత్ సబ్ స్టేషన్,
తహశీల్దారు కార్యాలయ ప్రాంగణం, మార్కాపురం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది ప్లెయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తం నీ పైన దాఖలు చేసినందున పై దావాలో నీ ఆక్షేపణలు వినుటకు 13-11-2025వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 13-11-2025 **తడికమళ్ల శివప్రసాద్,**
మార్కాపురం **వాది తరపు అడ్వకేట్.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

ఋణగ్రహీతలు: 1ఎ. మెస్సర్స్ శ్రీ మణికంఠ టొబాకో, రిజిస్టర్డ్ ఆఫీస్: డోర్ నెం. 32-7-2, 3వ అంతస్తు, మహేంద్ర ఎన్‌క్లేవ్, చందూరి సరస్వతి వీధి, శిఖామణి సెంటర్, మొగల్రాజపురం, విజయవాడ, ఏపి-520010. **1బి. మెస్సర్స్ శ్రీ మణికంఠ టొబాకో,** గోడౌన్, ఫ్లాట్ నెం. 234, ఫేజ్- 1 & 2, ఆటో నగర్, గుంటూరు, ఏపి. **1సి. శ్రీ పెనుముచ్చు శ్రీ అవినాష్,** తండ్రి: వెంకట నారాయణ రావు, డోర్ నెం. 1-30, కునికనపాడు, శ్రీ ఆంజనేయ స్వామి గుడి దగ్గర, చెవిటికల్లు, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521180. **సహ-ఋణగ్రహీత/హామీదారు: 2ఎ. శ్రీ అడ్డగడ సదానంద రావు,** తండ్రి: భూషయ్య, డోర్ నెం. 1, అడుసుమల్లి గ్రామం, ప్రకాశం జిల్లా, ఏపి-523169. **2బి. శ్రీమతి అడ్డగడ వెంకాయమ్మ,** భర్త: సదానంద రావు, డోర్ నెం. 1, అడుసుమల్లి గ్రామం, ప్రకాశం జిల్లా, ఏపి-523169.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ శ్రీ మణికంఠ టొబాకో కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 08-02-2018** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 19-05-2018**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

గుంటూరు జిల్లా, వీజీటీఎం-యూడీఏ, ఏటుకూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, డోర్ నెం. 316/సి, 316/డి మరియు 317/సి, ప్లాట్ నెం. 303 మరియు ప్లాట్ నెం. 304లలో ఉన్న 400.00 చదరపు గజాల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం శ్రీమతి అడ్డగడ వెంకాయమ్మ, భర్త: సదానంద రావు గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 20410/2006, ఎస్.ఆర్.ఓ., గుంటూరు). **నివాస ఫ్లాట్‌కి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 291 & 292 (68.0 అడుగులు), **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్డు (68.0 అడుగులు), **ఉత్తరం:** ప్లాట్ నెం. 305 (53.0 అడుగులు), **దక్షిణం:** ప్లాట్ నెం. 302 (53.0 అడుగులు).

2. గుంటూరు జిల్లా, వీజీటీఎం-యూడీఏ, ఏటుకూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, డోర్ నెం. 316/సి, 316/డి మరియు 317/సి, ప్లాట్ నెం. 318 మరియు ప్లాట్ నెం. 319లలో ఉన్న 337.00 చదరపు గజాల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం శ్రీ అడ్డగడ సదానంద రావు, తండ్రి: భూషయ్య గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 20407/2006, ఎస్.ఆర్.ఓ., గుంటూరు). **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు రోడ్డు (68.0 అడుగులు), **పడమర:** ఇతరుల ఆస్తి (68.0 అడుగులు), **ఉత్తరం:** ప్లాట్ నెం. 317 (44.9 అడుగులు), **దక్షిణం:** ప్లాట్ నెం. 320 (44.3 అడుగులు).

తేది: 30-09-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలు టౌన్ సమత నగర్ లో నివాసం ఉంటున్న కొత్తకొండ భారతి W/O కోటయ్య కు చెందిన తేది 16.09.2025 న నేనూ మాఇంటి వద్దనుండి పని మీద కోర్టు సెంటర్ కు వచ్చాను అక్కడ జెరాక్స్ షాపు వద్ద ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ డాక్యుమెంటును జిరాక్స్ సెంటర్లో జిరాక్స్ తీసుకుని బయటికి వచ్చే క్రమంలో నా దగ్గర ఉన్నటువంటి ఒరిజినల్ డాక్యుమెంట్ ఉన్న సంచి జారీ పడిపోయినది ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్6832/2013 చుట్టు పక్కల అంతా వెతికినను దొరకలేదు దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కి గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
కొత్తకొండ భారతి
W/O కోటయ్య,
సమతా నగర్ ఒంగోలు,
ప్రకాశం జిల్లా.
సెల్ నెంబర్ : 9989384988

మహారాజశ్రీ

మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 171/2024

మురారి సాయికుమార్ ..... వాది

వర్సెస్

చీకటి బాలకాశయ్య ...... ప్రతివాది

టు,

చీకటి బాలకాశయ్య, తండ్రి: పెద్ద కాశయ్య
చెన్నారెడ్డిపల్లి, తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పైనెంబరుఓ.ఎస్.171/2024లో కోర్టు వారు ప్రతివాదికి నోటీసులు ఎన్ని పర్యాయము లు జారీ చేసిననూ, అందని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున మీరు తేదీ: 10-11-2025న ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: **10-11-2025**
మార్కాపురం **బి.కాశయ్య**
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: **9912726289.**

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి. 77/2025

కొత్తకోట వెంకటేశ్వర్లు ...పిటీషనరు

వర్సెస్

కొత్తకోట (బట్టపోతుల) రాధిక ...రెస్పాండెంటు

టు,

కొత్తకోట (బట్టపోతుల) రాధిక,
భర్త: కొత్తకోట వెంకటేశ్వర్లు,
తండ్రి: బట్టపోతుల గోపాల్‌రాజు,
వయసు: 31 సం॥లు, హిందూ, గృహిణి,
నివాసం: కేరాఫ్/ డోర్ నెం: 8-17-123/బి,
సారంగపాణి వీధి, గిద్దలూరు టౌన్ మరియు
మండలం, ప్రకాశం జిల్లా, సెల్: 6281642276.

పై నెంబరు హెచ్.ఎం.ఓ.పి.లోని పిటీషనరుకు నీవు భార్యగా ఉన్నందున, నీ నుండి విడాకులు మంజూరు చేయమని కోరుతూ పిటీషనరు నీ పైన పై కోర్టులో, పై నెంబరు హెచ్.ఎం.ఓ.పి.ని దాఖలు చేసినందున, ఇందు విషయమై నీకు పలుమార్లు నోటీసులు పంపగా, అవి నీకు ముట్టని కారణము చేత, ఈ దినపత్రిక నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 24-11-2025వ తేదీన పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు హెచ్.ఎం.ఓ.పి. పిటీషన్‌ను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 24-11-2025 **వి.శ్రీనివాసరావు,**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం,**
సెల్: 9440510490.
పి.ఎన్.శేషశయనారెడ్డి,
ఎం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

ప్రజాశక్తి
బుధవారం 29 అక్టోబర్ 2025

తుపాను ప్రభావంతో భారీవర్షం

ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-కనిగిరి

తుఫాన్ కారణంగా కనిగిరి పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో మంగళవారం భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు వంకలు పారాయి. వర్షం కారణంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలను సమీప పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి అవసరమైన సహాయక చర్యలను చేపట్టారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. వర్షంలో సైతం పారిశుధ్య పనులను చేపట్టారు. ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, తహాశీల్దార్ జయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిలు ఎప్పటికప్పుడు వర్షం ప్రభావిత ప్రాంతాలను సందర్శించి సహాయక చర్యలను చేపట్టారు.

వెలిగండ్ల : మండలంలోని పూలికుంట్ల రాళ్లపల్లి గ్రామం బోడెమ్మ చెరువు, పందవ గండి రిజర్వాయర్, ఇమ్మడి చెరువు గ్రామ చెరువు, పందువ చెరువు ముంతా తుఫాన్ కారణంగా నిండుకుండలా మారాయి. పూలి కుంట్ల చెరువు తెగిపోయే పరిస్థితిని గమనించిన ప్రజలు అధికారుల దృష్టికి మంగళవారం తీసుకువచ్చారు. హుటాహుటినన రాష్ట్ర టిడిపి నాయకుడు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, టిడిపి నాయకులు కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, పామూరు సిఐ భీమా నాయక్, తహాశీల్దార్ ఎస్ వాసు, ఎస్సై కృష్ణ పావనిలు సిబ్బందితో చెరువు వద్దకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా జెసఇబి ద్వారా కాల్వకు అడ్డుగా ఉన్న చిన్న చెట్లను తొలగించారు. ప్రజలకు తుఫాను హెచ్చరిక ప్రకటించారు. పందువగండి రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 24 అడుగులు కాగా ఇప్పటికే 18 అడుగుల నీరు చెరువుకు చేరింది. ఇమ్మడి చెరువు పూర్తిగా నిండింది. మరపుగుంట్ల గ్రామంలో వర్షానికి గోడ కూలి దూడ మృతి చెందింది.

కనిగిరిలో పారిశుధ్య పనులు చేపడుతున్న షేక్ ఫిరోజ్

పీసీపల్లిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం

సిఎస్‌పురం: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి సమీపంలోని పేరుమోటు వద్ద ప్రవహిస్తున్న డొక్కల వాగును మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ కాజా తదితరులు మంగళవారం పరిశీలించారు.సమీప గ్రామాల ప్రజలు ఎవరూ కూడా వాగు పరిసర ప్రాంతాల్లోకి వెళ్ళవద్దని సూచించారు. వర్ష ప్రభావం తగ్గేంత వరకు కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వరిపంటకు తీవ్ర నష్టం

తాళ్లూరు: తాళ్లూరులో కంచరగుంట వెంకట్రావు చెందిన రెండు ఎకరాల్లో పంట మొత్తం పడిపోయింది. ఈ వర్షం రెండు రోజులు కొనసాగితే ఎకరానికి రూ.50 వేల పెట్టిన పెట్టుబడి మొత్తం నష్టం వస్తుందని ఆయన తెలిపారు రెండు ఎకరాల్లో కలిపి దాదాపు లక్ష రూపాయలు నష్టం వస్తుందని రైతు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఏవో బి ప్రసాదరావు పంటలను పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ ఈ ఏడాది బీపిటి వరి పంట తక్కువ వేశారని అక్కడక్కడ వేసిన పంట పడిపోయిందని అన్నారు.

సిఎస్.పురం: సీఎస్‌పురంలోని పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దేవకపవరం తెలిపారు. మండలంలోని కోవిలంపాడు పంచాయతీలోని మిట్టపాలెం ఎస్సీకాలనీలో ఆమె పర్యటించారు. వర్షపునీరు ఇళ్లలోకి రాకుండా చూసుకోవాలన్నారు. వీరి వెంట సర్పంచ్ షేక్ ఖాదర్బీ, బుజ్జి, సచివాలయ సిబ్బంది ఉన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి కేజీబీవీని సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులకు తగు సూచనలిచ్చారు. ఈదురుగాలులకు బయటకు రాకూడదన్నారు.

తాళ్ళూరు: తూర్పుగంగవరం వద్ద ఉన్న గుంటిగంగలో రెడ్డి అన్నదాన సత్రంలో పేదలకు పునరావాసం కల్పించి భోజన వసతులను ఏర్పాటు చేసినట్లు తహాశీల్దార్ బివి.రమణారావు తెలిపారు. వెలుగువారిపాలెంలో హైస్కూల్లో 50 కుటుంబాలకు పునరావాసం కల్పించి రెడ్డిసాగర్ వద్ద సువాబులు తోటల్లో పనిచేస్తున్న 30 కుటుంబాలకు, వెలుగువారిపాలెంలో 20 కుటుంబాలకు మొత్తం 50 కుటుంబాలకు భోజనం వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పీసీపల్లి: గత 20 రోజులుగా స్టీల్ సామాన్లు అమ్ముకుంటూ స్థానికంగా గుడిసెలు వేసుకొని ఉంటున్న 32 మందిని పిసిపల్లిలోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రానికి తరలించినట్లు పిసిపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ పి.ప్రభాకర్ బాబు తెలిపారు. మొంథా తుఫాన్ సందర్భంగా పిసిపల్లి జడ్పీ హైస్కూల్లో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. వీరికి భోజన సదుపాయాన్ని కల్పించారు. తహాశీల్దార్ సిహెచ్ ఉషా, వైద్యాధికారి డాక్టర్ యషిత, ఎంఈఓలు జీ.సంజీవ్, ఆర్.శ్రీనివాసులు డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, వీఆర్వో పిచ్చిరెడ్డి, కార్యదర్శి రాంప్రసాద్, వైద్య సిబ్బంది ఉన్నారు.

అటవీ కర్ర పట్టివేత

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

అక్రమంగా తరలించేందుకు సిద్ధం చేసిన అటవీ జాతి కర్రను అటవీ శాఖ స్క్వాడ్ అధికారులు కృష్ణంనాయుని పల్లి గ్రామానికి సమీపంలో పట్టుకున్నారు. మండలంలోని డిజిపేట బీట్‌లో సంద్ర కొండ సమీపంలో కర్రను కొట్టి అక్రమంగా తరలిస్తున్నారు అంటూ స్క్వాడ్ అధికారులకు ఓ వ్యక్తి సమాచారం ఇచ్చారు. దీంతో గుంటూరుకు చెందిన స్క్వాడ్ అధికారులు సోమవారం దాడులు చేసి కృష్ణంనాయుని పల్లి సమీపంలో నిల్వ చేసి ఉన్న అటవీ జాతి కర్రను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై ఎఫ్ఎస్ఓ అలీంను వివరణ కోరగా అటవీ జాతి కర్రను పట్టుకున్నామని, అయితే ఆ కర్ర అడవిలో కొట్టలేదని పట్టా భూమిలో కొట్టారని ఈ విషయం రేంజర్ చెప్పాల్సి ఉందన్నారు.

ఆరోపణలు అవాస్తవం : ఎంఈవో

ప్రజాశక్తి-దొనకొండ

మండలంలోని ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తాను ప్రర్తిస్తున్నానని మండల యూటీఎఫ్ శాఖ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని దొనకొండ ఎంఈవో-1 సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల విద్యాశాఖకు అవసరమైన ఫర్నిచర్, ఇతర వస్తువుల కొనుగోలు విషయమై ఉపాధ్యాయుల ఇష్టంతో వారి అభీష్టం మేరకు ఆర్థిక సహాయం చేసిన వారి నగదుతో కుర్చీలు, ఇతర వస్తువులు కొనుగోలు చేయటం జరిగిందన్నారు. ఉపాధ్యాయులపై ఎటువంటి పక్షపాత వైఖరిలో వ్యవహరించటం లేదన్నారు.

డయాలసిస్ రోగులకు వాహనం ఏర్పాటు

ప్రజాశక్తి-పీసీపల్లి

మంగళవారం కనిగిరిలో డయాలసిస్ చేయించుకున్న పీసీ పల్లి మండలవాసులు బస్ కోసం కనిగిరి ఆర్టీసీ డిపోలో ఉన్నారు. ఐదు గంటలకు పెద ఇర్లపాడు వచ్చే సర్వీసును ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. ఈ విషయాన్ని డయాలసిస్ రోగులు కంట్రోలర్‌ను అడగగా 6 గంటలకు వెళ్ళే బెంగళూరు బస్సులో వెళ్లాలని సూచించారు. ఆరుగురు కిడ్నీ రోగులు డిపోలో బెంగళూరు బస్సు కోసం ఉన్నారు. బెంగుళూరు బస్సు సర్వీసును కూడా పీసీపల్లి మీదుగా కాకుండా వేరే రూట్‌లో వెళ్ళిపోయింది. ఈ విషయాన్ని కిడ్నీ రోగులు పిసిపల్లి ప్రజాశక్తి విలేకరి దృష్టికి తీసుకొచ్చారు. విలేకరి సమస్యను స్థానిక తహాశీల్దార్ సిహెచ్ ఉషకు తెలిపారు. స్పందించిన తహాశీల్దార్ వీఆర్వో సుబ్బారావు వాహనాన్ని ఏర్పాటు చేసి రోగులను ఇళ్లకు చేర్చారు.

వైసీపీ సంతకాల సేకరణ

ప్రజాశక్తి-దర్శి

కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం దర్శి ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించారు. మొదట డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దర్శి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గల్లెపోగు ఏసుదాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సీసెల్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గాలిమూటి దేవప్రసాద్, వైసీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఇత్తడి దేవదానం, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి కంభంపాటి సన్నిబాబు, ఎస్సీసెల్ కురిచేడు మండల అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, దొనకొండ మండల ఎస్సీసెల్ అధ్యక్షులు కొండలరావు, నాయకులు కొడవటి జాన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో గొట్టిపాటి లక్ష్మి సమీక్ష

ప్రజాశక్తి-దర్శి : తుఫాన్ నేపథ్యంలో నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. అన్ని మండల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితులు, పునరావాసం వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎ.గాయత్రీ, తహాశీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎస్ఐ మురళి, ఎంపిడిఓ కె.కల్పన, మున్సిపల్ కమిషనర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా రేషన్ పంపిణీ

దర్శి పట్టణంలో ముందస్తుగా రేషన్ దుకాణంలో రేషన్ పంపిణీ చేసినట్లు దర్శి టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందస్తుగా రేషన్ పంపిణీ చేయటం కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల తహాశీల్దార్ ఎం.శ్రావణ కుమార్, దర్శిమున్సిపల్ కమిషనర్ వై.మహేస్వరరావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, సంగు చంద్ర, కనకం సైదా తదితరులు ఉన్నారు.

నీట మునిగిన పొలాలని పరిశీలిస్తున్న ఏడిఏ

రైతులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-కనిగిరి

మొంథా తుఫాన్ ప్రభావంతో కనిగిరి మండలంలో కురుస్తున్న అధిక వర్షాల నేపథ్యంలో పంటలు నష్టపోకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడిఏ షేక్ జైనులాబ్దీన్ సూచించారు. మంగళవారం ఆయన టిడిపి నాయకులతో కలిసి బొమ్మిరెడ్డిపల్లి, పునుగోడు, తాళ్లూరు గ్రామాల్లో సాగు చేసిన వరి, కంది పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించి, వర్షాల అనంతరం పంటల సంరక్షణపై సూచనలు చేశారు. టిడిపి మండల అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, కన్వీనర్ వి చ్చాల శ్రీనివాసరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బాలు ఓబుల్ రెడ్డి, నాయకులు గంగవరపు నాగిరెడ్డి, మూలే బాలిరెడ్డి పాల్గొన్నారు.

కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మొంథా తుఫాన్ ప్రభావం అత్యధికంగా ఉండటం వల్ల కాలనీవాసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని టిడిపి మండల అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డిలు సూచించారు. మండలంలోని ఉప్పలపాడు ఎస్టీ కాలనీలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఏవైనా ఇబ్బందులు పడుతున్నట్లయితే తమ దష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఓపిఆర్‌డి రమణయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు ఇసుకపల్లి తిరుపతయ్య పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌కు వాటర్ ఫ్రిజ్ అందజేత

ప్రజాశక్తి-దర్శి

లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి టౌన్ ఆధ్వర్యంలో పట్టణ అర్బన్ హెల్త్ సెంటర్‌కు రూ.10 వేల విలువైన కూలింగ్ వాటర్ ఫ్రిజ్‌ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వృద్ధులు, మహిళలకు కూలింగ్ ఫ్రిజ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఆవులూరి సుబ్బారెడ్డి, క్లబ్ సెక్రటరీ యిన్నమూరి రాము, క్లబ్ ట్రెజరర్ కొత్తమాసు సాయికుమార్, జిఎల్‌టి కోఆర్డినేటర్ మానం రామాంజనేయులు పాల్గొన్నారు.

ఫ్రిజ్ అందజేసిన దాతలు

అనాథాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-పామూరు

పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న అనాథాశ్రమంలో విద్యార్థులకు పట్టణానికి చెందిన గుర్రంకొండు సుబ్బయ్య వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ప్రమీల ఆధ్వర్యంలో అన్నదానం పంపిణీ చేసినట్లు నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. ప్రసాదు సుబ్బయ్య కుటుంబ సభ్యులను అభినందించారు. ప్రమీల అల్లుడు రాజశేఖర్, కుమార్తెలు, మనమల్లు మనవరాల్లో పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే యానాదులకు ఇక్కట్లు

ప్రజాశక్తి-సీఎస్‌పురం రూరల్

ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే గుడిసెలలోనే నివాసం ఉంటూ యానాదులు ఇక్కట్లు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని సిపిఎం పార్టీ ఉప్పలపాడు శాఖ కార్యదర్శి బక్క జేసురత్నం ఆరోపించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో ఉప్పలపాడులోని ఎస్టీ కాలనీని మంగళవారం ఆయన పరిశీలించారు. గుడిసెలలో నివాసం ఉంటూ వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. పక్కా గృహాలు మంజూరు కోసం ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్నా పక్కా గృహాలు మంజూరు చేయలేదని, కొంతమందికి పక్కా గృహం మంజూరు చేసినా గృహ నిర్మానానికి సరిపడా నిధులు చాలక అసంపూర్తిగా ఉంచుకున్నారు మంజూరు కాని వాళ్ల గుడిసెల లోనే నివాసం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వర్షం వల్ల పడుతున్న ఇబ్బందులను తప్పించాలని ఆయన కోరారు.

వర్షంలో గుడిసెల్లోనే ఉంటున్న యానాదులు

తుపాను తీవ్రతతో జనజీవనం అతలాకుతలం

భవనాసి అలుగు పరిశీలిస్తున్న తహశీల్దారు, సిఐ

సూర్యలంక బీచ్‌లో సిద్ధంగా ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది

సంతమాగులూరులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం

ప్రజాశక్తి యంత్రాంగం

మొంథా తుఫాను తీవ్రతకు జనజీవనం అతలాకుతలమైంది. ఈదురు గాలులు, వర్షం ధాటికి ప్రజలు ఇళ్లనుండి బయటికి రాలేదు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించారు. భోజనం, ఇతర వసతులు కల్పించారు. పంట పొలాలు నీట మునిగాయి. వాగులు, వంకలు పొంగి పొర్లాయి. సూర్యలంక, భట్టిప్రోలు ప్రాంతాల్లో ఈదురు గాలులకు రోడ్ల వెంట చెట్లు విరిగి పడ్డాయి. వేటపాలెం మండలం దేశాయిపేట వద్ద చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అధికారులు పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. తీర ప్రాంత గ్రామాల్లో అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎడతెరిపి లేని వర్షాలకు పశువులు, జివాలు జడివానలో చలికి వణికి పోతున్నాయి.

బాధితులతో మాట్లాడుతున్న చీరాల ఎంఎల్ఎ కొండయ్య

ఐలవరంలో చెట్లు తొలగిస్తున్న సిబ్బంది

రేపల్లెలో డ్రైన్లలో నీటిపారుదలపై చర్చిస్తున్న ఆర్‌డిఒ

యద్దనపూడిలో పొంగిన పోలూరి వాగు

పునరావాస కేంద్రం పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ లవన్న

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పర్చూరు

తుఫాన్ కారణంగా భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి అయ్యే ప్రమాదం ఉన్నదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక అధికారి ఎస్ లవన్న తెలిపారు. మొంథ తుఫాను సహాయక చర్యల్లో భాగంగా అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఆయన పరిశీలించారు. మండలంలోని రమణాయపాలెంలో ఏర్పాటు చేసిన పునరా వాస కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది తుఫాను ప్రభావం తగ్గేవరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. జిల్లా అధికారుల సూచనలు పాటించాలని చెప్పారు. ఆయన వెంట తహశీల్దారు పి బ్రహ్మయ్య, ఎంపిడిఒ వి ప్రదీప్ కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ బి హరిప్రసాద్, ప్రత్యేక అధికారి ఎఒ కె భాస్కరరావు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రంలో పరిశీలిస్తున్న అధికారులు

అధికారులు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - అద్దంకి

మొంథా తుఫాను కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు ఎవరికీ ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లు చేశారు. గత నాలుగు రోజులుగా చిరుజల్లులతో వర్షాలు కురుస్తున్నప్పటికీ సోమ, మంగళవారాల్లో అధిక వర్షపాతం నమోదైంది. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో నివాసం ఉంటున్న ప్రజానీకాన్ని సింగరకొండ సమీపంలోని తాత్కాలిక పునరావాస కేంద్రానికి తరలించారు. వారిని భోజనాలు, ఇతర సౌకర్యాలు కల్పించారు. కమిషనర్ డి రవీంద్ర బత్తులవారిపాలెంలో మురుగు నీరు పారుదలకు కాలువల పూడిక శుభ్రం చేయించారు. మంగళవారం ఉదయం నుండి అధికార యంత్రాంగమంతా ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. పేరాయపాలెం సమీపంలోని ద్వారనపవాగును తహశీల్దారు శ్రీ చరణ్ పరిశీలించారు. ఆ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలతో మాట్లాడారు. సిఐ ఆరాధ్యుల సుబ్బరాజు, తహశీల్దారు భవనాసి చెరువు అలుగు వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. రేణంగివరం రోడ్డులోని నల్లవాగు ప్రవాహాన్ని ఎంపిడిఒ పరిశీలించారు. అధిక వర్షపాతం నమోదై ప్రజలకు ఇబ్బందులకు గురైతే వెంటనే అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఎడతెరిపిలేని వర్షాలకు ప్రజలు ఇంటి నుండి బయటికు రావద్దని సూచించారు. విపత్తు నిర్వహణ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఈదురు గాలులకు విరిగిపడిన చెట్లు

ప్రజాశక్తి - బాపట్ల

తుఫాను ప్రభావంతో ఉధృతంగా వీచిన గాలులకు బాపట్ల - సూర్యలంక మార్గంలో చెట్లు విరిగి రహదారికి అడ్డంగా పడ్డాయి. సూర్యలంక రోడ్డులోని ఆదర్శనగర్ వద్ద భారీ వర్షాల కారణంగా చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడడంతో సూర్యలంక తుఫాను పునరావస కేంద్రం వద్ద సిద్ధంగా ఉంచిన జెసిబి సహాయంతో పడిన చెట్టును తొలగించారు. తీవ్ర గాలులు, వర్షం కారణంగా ప్రజలు ఎవ్వరూ బీచ్‌లకు రావద్దని పోలీసులు సూచించారు. సూర్యలంక పునరావాస కేంద్రం బాధ్యులు డిప్యూటీ ఎంపిడిఒ రామకృష్ణ, రూరల్ సీఐ శ్రీనివాసరావు, పోలీసులు, స్థానికుల సహాయంతో రహదారిపై అడ్డంగా పడిన చెట్టును తొలగించారు.

పునరావాస కేంద్రాలను వినియోగించుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య

కొల్లూరులో మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు కృష్ణమోహన్

ప్రజాశక్తి - బాపట్ల

మొంథా తుఫాను తాకిడికి గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను వినియోగించుకుని తుఫాను బారిన పడకుండా సురక్షితంగా ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కోరారు. సూర్యలంక బహుళ ప్రయోజనాల తుఫాను రక్షిత భవనంలో పునరావస కేంద్రాన్ని ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన మంగళవారం సందర్శించారు. కేంద్రంలోని ప్రజలకు అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి ఏర్పాట్లపై బాధ్యులైన డిప్యూటీ ఎంపిడిఒ రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో గుడిసెల్లో నివాసం ఉంటున్న యానాదులను పునరావాస కేంద్రానికి తరలి వెళ్లాల్సిందిగా సూచించారు. అయితే కొందరినీ పునరావాస కేంద్రాలకు తరలించారని స్థానికులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా తుఫాను తాకిడి నుండి ప్రజలను కాపాడేందుకు పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికి రూ 3వేల నగదు, 20 కిలోలు బియ్యం అందజేస్తారని వివరించారు. పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలతో మాట్లాడారు. అక్కడ అందుతున్న సౌకర్యాలు గమనించారు. మూడు రోజులపాటు అన్ని రకాల పనులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలందరికీ 20కేజీల బియ్యం ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, సిపిఎం నాయకులు పి కొండయ్య, శరత్ ఉన్నారు.

కొల్లూరు : మండలంపై తుఫాను తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు టి కృష్ణమోహన్, బొనిగల సుబ్బారావు వివిధ లోతట్టు ప్రాంతాలు సందర్శించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొల్లూరులో ఏర్పాటు చేసిన పునరావస్తు కేంద్రాన్ని పరిశీలించి బాధితులతో మాట్లాడారు. పూరెళ్ళల్లో డ్రైనేజీ కాలువల కట్టెలపై ఉన్న పేదలందరినీ కేంద్రాలకు వెంటనే తరలించాలని అధికారులను కోరారు. పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు నాణ్యమైన భోజనం పెట్టాలని కోరారు. నిత్యవసర వస్తువులు అందించాలని కోరారు. బాధితులతో మాట్లాడుతూ ఏ అవసరం వచ్చినా అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజలు బయటికి వెళ్ళొద్దని, రాత్రి పూట తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలందరూ ఇళ్లల్లోనే ఉండాలన్నారు.

రేపల్లె : మొంథా తుఫాను ప్రభావంతో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ కోరారు. పట్టణంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు. పునరావాస కేంద్రంలో సదుపాయాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో తలదాచుకున్న బాధితులకు అసౌకర్యాలు కలగకుండా చూడాలని కోరారు. పట్టణంలో ఎస్ఎస్ఎస్ స్కూల్‌లో నాణ్యమైన భోజనం అందించట్లేదని బాధితులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావుతో ఫోన్ ద్వారా మాట్లాడి నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. బాధితులకు భోజనం సరిగా పెట్టడం లేదని కొన్ని పునరావస కేంద్రాల్లోని ప్రజలు తెలుపుతున్నారని, అలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. ఆయన వెంట సిపిఎం నేతలు కె రమేష్, డి అగస్టిన్, జి దానియేలు, డివైఎఫ్ఐ అధ్యక్షులు సిహెచ్ ప్రకాష్ పాల్గొన్నారు.

పునరావాస కేంద్రంలో పరిశీలిస్తున్న సిహెచ్. గంగయ్య

రేపల్లెలో మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు మణిలాల్

కామేపల్లిలో ముందస్తు రేషన్ పంపిణీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కామేపల్లిలో మొంథా తుఫాన్ కారణంగా ముందస్తుగా రేషన్ పంపిణీ ప్రారంభిం చారు. ఇంటి నుండి రాలేని పెద్దవారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ అందచేశారు. గ్రామంలో గుడిసెలు, ఇల్లు బలహీనంగా ఉన్న వారి కుటుంబాలను పునరావాస కేంద్రాలకు వచ్చే విధంగా అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుష్మారాణి గ్రామంలోని గర్భిణీ, బాలింతలను గుర్తించి తుఫాన్ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో నాయకులు జి సురేష్, పంచాయతీ కార్యదర్శి చరణ్ రాజ్, విఆర్ఒ పూర్ణిమ పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ చేస్తున్న అధికారులు

బార్లు, వైన్ షాపులు బంద్

ప్రజాశక్తి - బాపట్ల

బార్లు, వైన్ షాపుల నిర్వాహకులకు ఎక్సైజ్ అధికారుల ద్వారా ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వి వినోద్ కుమార్ ఆదేశాలతో పట్టణంలో బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్ షాపులు సాయంత్రం ఆరు గంటలకే మద్యం వ్యాపారాలను బంద్ చేయాలని తెలిపారని కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు.

కమిషనర్ రఘునాథరెడ్డి

జనజీవనం అస్తవ్యస్తం

మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షం కురిసింది. వాగులు, వంకలు పొంగి పొర్లాయి. వాగులు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-ప్రకాశం యంత్రాంగం

తాళ్లూరులో నేలవాలిన వరి

రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, అధికారులు

సీఎస్‌పురంలో డొక్కలవాగును పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

సింగరాయకొండ-ఊళ్లపాలెం మధ్యలో కూలిన భారీ వృక్షం

కనిగిరిలో వాగును పరిశీలిస్తున్న ఆర్‌డిఒ కేశవర్ధన్ రెడ్డి

పామూరు మండలం బోడవాడలో బ్రిడ్జిపై ప్రవహిస్తున్న వాగు

వాగును పరిశీలిస్తున్న ఒంగోలు తాలూకా సిఐ విజయ్ కృష్ణ

సింగరాయకొండ డిపోలో చేరిన నీరు

భైరవకోనలో పరిస్థితిని పరిశీలిస్తున్న సిఐ భీమా నాయక్

కనపర్తిలో పునరావాసానికి తరలిస్తున్న ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ బాబు

పెద్దదోర్నాల మండలం పెద్దబొమ్మలాపురంలో అధికారులు చెరువు తూము ఎత్తడంతో నీట మునిగిన మిరప పైరు

కొండపిలో రోడ్డుపై పడిన చెట్లను తొలగిస్తున్న అధికారులు

తాళ్లూరులోని పునరావాస కేంద్రంలో భోజనాలు వడ్డిస్తున్న అధికారులు

వెలిగండ్లలో చెరువును పరిశీలిస్తున్న అధికారులు

కనిగిరిలోని పునరావాస కేంద్రంలో భోజనాలు వడ్డిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

పునరావాస కేంద్రాల్లో అధికారుల పరిశీలన

నిత్యావసర సరుకులు అందజేస్తున్న వెలుగు సిబ్బంది

నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని పి4 కుటుంబాలకు మంగళవారం వెలుగు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. స్థానిక మండల సమైక్య కేంద్రంలోని వెలుగు యానిమేటర్లు, సిబ్బంది సహకారంతో బాధిత కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, నూనె, చింతపండు, శనగగుళ్ళు, ఖర్జురాలు, పెద్ద ఉల్లిపాయలు, గోధుమపిండి, బిస్కెట్ ప్యాకెట్లు, అరటి గెలలు అందించారు. డిఆర్డిఏ, వెలుగు ప్రత్యేక అధికారి మాచవరపు రమేష్ బాబు, ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ అధ్వర్యంలో రాష్ట్ర నాయకులు తూనుగుంట్ల సాయిబాబా, కనపర్తి సుందరరావు, యడ్ల జయశీలరావు, కంభం సుధీర్, మాచర్ల నాగరాజు, అనగాని ఏడుకొండలు, దీపాల ప్రసాదు చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. వెల్లటూరు జెడ్‌పి స్కూల్ పునరావాస కేంద్రంలోని బాధితులకు అవసరమైన సౌకర్యాలు పరిశీలించారు. కార్యక్రమంలో సీసీలు నరేంద్ర, హనోక్, రజిని, విఆర్ఓ లక్ష్మి, పంచాయతి కార్యదర్శి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి

ప్రజాశక్తి - బాపట్ల

మాజీ ఎమ్మెల్సీ సతీష్

మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తమై ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని శాసన మండలి మాజీ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల పూరి గుడిసెల్లో ఉండే ప్రజలు తుఫాను తాకిడికి గురికాకుండా మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వృద్ధులు, చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, వైద్యాధికారుల సూచనలు పాటించి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

సూర్యలంకలో ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు

ప్రజాశక్తి - బాపట్ల

తుపాను పరిస్థితులపై తీసుకోవాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీసు ఇతర శాఖల అధికార యంత్రాంగం తలమునకలై ఉంది. మంగళవారం రాత్రికి అంతర్వేది, యానాం, కాకినాడల మధ్య తుపాను తీరం దాటనున్న సమయంలో వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని ప్రాణనష్టం లేకుండా రక్షించేందుకు యంత్రాంగం అన్ని విధాల ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈపాటికే సూర్యలంక తీరంలో తుపాను ముప్పు ఉన్న ప్రాంతాల్లో ఎస్పీ సూచనల మేరకు రూరల్ సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాసులు పర్యవేక్షణలో పోలీసు, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు మోహరించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం, ఆహారం, తాగునీరు వంటి కనీస సదుపాయాలు అందించడం వంటి చర్యలు చేపట్టారు. ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు, కాలువలు, వాగులను అధికారులు పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగా హెచ్చరించి పునరావాస కేంద్రాలకు తరలించారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో సహాయకంగా జెసిబి, క్రేన్లు, ట్రాక్టర్లు వంటి యంత్రాలు సిద్ధంగా ఉంచారు. ప్రజలకు ఎటువంటి విపత్తు సంభవించినా సాయం అందించేందుకు అత్యవసర సెంటర్లు ఏర్పాటు చేశారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఆదుకునేందుకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. ప్రజలు తమ ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని, బలమైన గాలులు, భారీ వర్షాలు ఉండే సమయంలో బయటకు రావద్దని హెచ్చరించారు.

పునరావాస కేంద్రంలో పరిశీలిస్తున్న రేపల్లె ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రేపల్లె

పునరావాస కేంద్రాలను ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి తనిఖీ చేశారు. మెడికల్ క్యాంప్, భోజనం, ఇతర వసతులు పరిశీలించారు. 166 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయగా 73 పునరావాస కేంద్రాల్లో బాధితులు ఉన్నట్లు తెలిపారు. తుఫాను బాధిత కుటుంబాలతో మాట్లాడారు. వారి అవసరాలు తెలుసుకున్నారు. భోజన, వైద్య సదుపాయాలు సరైన సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రధాన డ్రెయిన్లను పరిశీలించారు. ఎక్కడైనా డ్రెయిన్ బ్లాకులు, అడ్డంకులు ఉంటే వెంటనే తొలగించి నీటి ప్రవాహం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అనగాని శివ ప్రసాద్, కమిషనర్ కె సాంబశివరావు పాల్గొన్నారు.

సంతమాగులూరు : మండలంలోని ఏల్చూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో చేపడుతున్న సహాయక చర్యలను ప్రత్యేకాధికారి ఎన్ రాజన్ బాబు, తహశీల్దారు కె రవిబాబు, సిఐ కె వెంకటరావు, ఎస్ఐ పట్టాభిరామయ్య, ఎంఈఓ వి కోటేశ్వరరావు, దినేష్ కుమార్ పరిశీలించారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన భోజన సదుపాయాలు పరిశీలించారు. ఏల్చూరు లోతట్టు ప్రాంతాల్లో గుడిసెల్లో నివసిస్తున్న ఎస్టీ కుటుంబాలు 60 మందిని గుర్తించి పునరావత కేంద్రంకు తరలించి త్రాగునీరు, భోజన వసతి, వైద్య సదుపాయం కల్పించినట్లు తెలిపారు. కుందుర్రు గ్రామంలోని లోతట్టు ప్రాంతంలో ఉన్న 13 ఎస్టి కుటుంబాలను గ్రామంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంకు తరలించి భోజన సదుపాయం కల్పించినట్లు తెలిపారు. కొప్పరంలో పది కుటుంబాలను గుర్తించి ప్రాథమికోన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంకు చేర్చి వసతులు సమకూర్చినట్లు తెలిపారు.

ఇంకొల్లు : ఇంకొల్లు తోపాటు ఇడుపులపాడులో పునరావాస కేంద్రలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు వి శ్రీనివాసరావు, ఎంపిడిఒ జి శ్రీనివాసరావు తెలిపారు. ఇడుపులపాడు హైస్కూల్లో 12 మందికి భోజన సదుపాయం కల్పించారు. ఇంకొల్లు జడ్పీ హైస్కూల్, ఉర్దూ పాఠశాల్లో 45 మందికి పునరావాసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అల్పాహారంతో పాటు భోజన వసతులు కల్పించినట్లు తెలిపారు. మంగళవారం వర్షం ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుంది. పునరావాస కేంద్రాల్లో భోజన వసతులు ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి, విఆర్ఓలు పి వెంకటేశ్వర్లు, జి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్య అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాత్రికి తుఫాను తీరం దాటే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

యద్దనపూడి : మండలంలో 18 గ్రామాలకు గాను 9 సచివాలయాల పరిధిలో మొంథా తుఫాన్ కారణంగా బాధితులను ఆదుకోవడానికి ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు రవి కుమార్ చెప్పారు. పూనూరు ఉన్నత పాఠశాల్లో 2 కేంద్రాలు ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాత, యద్దనపూడి, అనంతవరం, గన్నవరం, పోలూరు, జాగర్లమూడి ఉన్నత పాఠాశాల్లోని పునరాస కేంద్రాల ఇంచార్జిలుగా ఎంఇఒ గోపి, హౌసింగ్ ఎఇ రమణ నాయక్, ఎపిఎం వెంకట్రావు, ఎస్ కృష్ణ చైతన్య, ఎంఎల్ఎఒ వి సుబ్బారావు, కృష్ణచైతన్య, యనమదల యుపి పాఠశాల ఇంచార్జి కుమారి, తనుబొద్దివారిపాలెం ఎంపిపి పునారావాస కేంద్రం ఇంచార్జిగా కృష్ణ చైతన్యను నియమించినట్లు తహశీల్దారు తెలిపారు. ఎలాంటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పూనూరు పునరావాస కేంద్రాన్ని ఎస్ఐ రత్న కుమారి ప్రజలతో మాట్లాడారు. అనంతవరం పంచాయతీ కార్యదర్శి దొప్పలపూడి మోహన్ బాబు, ఎస్‌టి, బిసి, మైనార్టీ, కాలానీల్లో తిరిగి బాహినంగా ఉన్న ఇళ్లలోకి నీళ్ల వచ్చే అవకాశం ఉన్న ప్రాంతం వారిని అనంతవరం జెడ్పి ఉన్న పాఠశాల్లో ఏర్పాటు చేసిన పునరాస కేంద్రానికి రావాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శులు రాణి, శ్రీను, శివ ప్రసాద్, జ్యోతి, శరత్, కానిస్టేబుల్ కుమార్ పాల్గొన్నారు.

ఇంకొల్లులో బాధితులకు భోజనం వడ్డిస్తున్న అధికారులు

పునరావాస కేంద్రంలో పర్యవేక్షిస్తున్న తహశీల్దారు

బీచ్‌ల వద్ద భయానక వాతావరణం

తుపాను తాకిడికి తీరప్రాంతం గజగజ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని సముద్రం తీరంలో భయానక వాతావరణం నెలకొన్నది. తుఫాను కారణంగా అలలు ఎగిసిపడుతున్నాయి. ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. నల్లని మేఘాలు కమ్మేశాయి. పగలే చీకట్లు ఆవరించాయి. తీర ప్రాంత ప్రజలు ఆందోళనలో ఉన్నారు. కొంతమంది కుటుంబాలు ఈపాటికే పునరావాస కేంద్రాలకు తరలిపోయారు. మిగిలినవారు ఇళ్లలోనే ఉన్నారు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో గస్తీ పెంచారు. రూరల్ సీఐ పి శేషగిరిరావు బృందం సముద్రం దగ్గర పరిస్థితిని పరిశీలిస్తున్నారు. ఎస్ఐ జనార్దన్ బీచ్ రోడ్డుపై పర్యటిస్తున్నారు. తహశీల్దారు జి గీతారాణి మండల అధికారులు, సచివాలయ సిబ్బందితో సమన్వయంతో అక్కయ్యపాలెం, రామాపురం, చల్లారెడ్డిపాలెం, రాధాకృష్ణ పురం పునరావాస కేంద్రాలు పరిశీలించారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు అందుతున్న సౌకర్యాలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. భయపడాల్సిన పనిలేదని, అధికార యంత్రాంగం, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఎవరూ తీరానికి వెళ్లకూడదని చెప్పారు. అవసరం లేకుండా ఎవరూ ఇంటి నుండి బయటికి రావద్దని సూచించారు. గంట గంటకు గాలి గర్జన పెరుగుతోంది. కొన్ని చోట్ల చెట్లు వాలిపోయాయి. స్థానిక సర్వోదయ కాలనీలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దేశాయిపేట నులుమిల్లు సెంటర్ సాయిబాబా ఆర్చి వద్ద మెయిన్ లైన్‌పై చెట్టు కూలిపోవడంతో మండలమంతా సాయంత్రం 3గంటల నుండి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఏడిఈ పెరుగు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది చెట్టు తొలగించి విద్యుత్తు పునరుద్ధించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

కొంజేటి చేనేతపురి వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పునరావస కేంద్రాల్లో భోజన ఏర్పాట్లు

ప్రజాశక్తి - బాపట్ల

తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పట్టణంలో ఏర్పాటు చేసిన 20 పునరావాస కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి పరిశీలించారు. మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ప్రజలకు ఆయన భోజనం తయారు చేయించి వడ్డించారు. ఆర్ట్స్ కళాశాల, మార్కెట్ వద్ద, అంజుమన్ కమిటీ షాది ఖానాలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. 800 మంది లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామని అన్నారు. వారికి అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. త్రాగునీరు, భోజన సదుపాయం, వైద్య సహాయం ఏర్పాట్లు చేశామన్నారు.

ఆందోళన చెందొద్దు

ప్రజాశక్తి - పంగులూరు

తుఫాను గురించి ఎవరు ఆందోళన చెందవద్దని, తగు జాగ్రత్తలతో ప్రశాంతంగా ఉండాలని అధికారులు సూచించారు. మండలంలోని చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలను ఎంపిడిఒ కె స్వరూపరాణి, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు, ఈఓఆర్‌డి సుమంత్ పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లోని వాళ్ళు ప్రశాంతంగా ఉండాలని అన్నారు. మండలంలోని చెరువులు, రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలను పరిశీలించారు. డ్రోన్ కెమెరా ద్వారా పరిస్థితిని సమీక్షించినట్లు సిఐ తెలిపారు. మండలంలో ఎక్కడ ఇబ్బంది లేదని, భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ సమస్యలేమి లేవని చెప్పారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

అప్రమత్తంగా ఉండాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వేమూరు

మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సూచించారు. మండలంలోని జంపని ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందిన ప్రజలను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి అవసరమైన సౌకర్యాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తహశీల్దారు కార్యాలయంలో అధికారులతో కలిసి మొంథా తుఫాను ప్రభావంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తుఫాను ప్రభావం తక్కువగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎటువంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే స్పందించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకం ఉంచి సహకరించాలని కోరారు. తుఫాను ముప్పు పూర్తిగా తప్పే వరకూ అధికారులు పూర్తి సన్నద్ధతతో ఉండాలని అన్నారు. భారీ వర్షాలు, కుంభవృష్టి కురిసే ప్రాంతాలు, ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రాంతాల్లో ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు వివిధ రూపాల్లో అందించాలని సూచించారు. సమావేశంలో ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, తహశీల్దారు బి సుశీల, ఎంపిడిఒ పాల్గొన్నారు.

5న అద్దంకి మండల సమావేశం

ప్రజాశక్తి - అద్దంకి

మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నవంబర్ 5న స్థానిక ఎంపిడిఒ కార్యాలయం సమావేశ హాలులో జరుగుతుందని ఎంపిడిఒ వరుధిని తెలిపారు. సమావేశానికి సభ్యులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు. వ్యవసాయ, విద్యుత్, ప్రాథమిక విద్య, త్రాగునీరు, పారిశుద్ధ్యం, గృహ నిర్మాణ, స్వచ్ఛభారత్, ఉద్యానవన, రెవిన్యూ అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

లోతట్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కొండయ్య పర్యటన

- పునరావాస కేంద్రాల్లో దుప్పట్లు పంపిణీ
- బాధితుల అల్పాహారం అందజేత

ప్రజాశక్తి - చీరాల

మొంథా తుఫాన్ ప్రభావంతో ఏర్పడిన పరిస్థితులపై శాసన సభ్యులు ఎంఎం కొండయ్య లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ అధికారులతో కలిసి ఆయన తోటవారిపాలెం, చంద్రమౌళి కాలనీ, చల్లారెడ్డిపాలెం, చేనేతపురి కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడి ప్రజల పరిస్థితులు పరిశీలించారు. తుఫాను కారణంగా గిరిజన ప్రాంతాల్లోని ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. వారికి అవసరమైన వసతులు కల్పించాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో భోజనం, అల్పాహారం, మంచినీటి సదుపాయాలు పరిశీలించారు. బాధితులకు స్వయంగా అల్పాహారం పంచి నాణ్యత పరిశీలించారు. ప్రజలెవరు అత్యవసర పరిస్థితుల్లో మినహా రావద్దని బయటికి సూచించారు. పలు చోట్ల బియ్యం, కూరగాయలు దాతల సహకారంతో పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థలు సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. మోడల్ స్కూల్ పునరావాస కేంద్రంలో దుప్పట్లు పంపిణీ చేశారు. దేశాయిపేట కేంద్రంలో వేటపాలెం వాసవి క్లబ్ సభ్యులు భోజన వసతులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిఎస్పీ మొయిన్, చీరాల, వేటపాలెం తహశీల్దార్లు గోపికృష్ణ, గీత, చీరాల, వేటపాలెం ఎంపిడిఒలు విజయశ్రీ, మెడబలిమి రాజేష్‌బాబు, సీఐలు సుబ్బారావు, నాగభూషణం, శేషగిరిరావు పాల్గొన్నారు.

అల్పాహారం రుచిచూస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

పశువులకు తుపాను కష్టాలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

తుపాను ప్రభావంతో గత నాలుగు రోజులుగా పశువులు చలికి వణుకుతూ విల విల్లాడుతున్నాయి. వాటిని కాపాడుకోవటానికి పశు పోషకులు, గొర్రెల కాపరులు తిప్పలు పడుతున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలతో పరిస్థితి మరింత ఎక్కువగా ఉంది. పశువుల చావిళ్ళ ముందు మెరకల తోపాటు, పశువుల పాకల్లో బురద మాయమై వాటి కాళ్ల గిద్దెలు పాచి పట్టే పరిస్థితి ఏర్పడిందని పశు పోషకులు తెలిపారు. వాయుగుండానికి ముందు మూడు రోజులకు ఒకసారి వర్షం పడుతూ ఉండటంతో అప్పటికే మెరక కొష్టాలు కొంచెం తడిగా ఉన్నాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలతో పరిస్థితి దారుణంగా మారిందని తెలిపారు. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా జల్లులుగా వర్షం పడుతూనే ఉండటంతో పశువులు, జీవాలు చలికి వణుకుతున్నాయి. దీనికి తోడు వర్షంతో జీవాలు బయటకు వర్షానికి తరలించే వీలు లేక ఇబ్బంది పడుతున్నారు. బయటకు తరలించిన పొలాలన్నీ నీటిమయమై గ్రాసం తినటానికి జీవాలకు వీలులేని పరిస్థితని జీవాల కాపరులు వాపోతున్నారు. పశువులను మేత వేద్దామన్న బయట నిల్వ ఉన్న వాముల్లోనుంచి గ్రాసం తీసుకుపోయే పరిస్థితి లేదని పశుపోషకులు తెలిపారు. గడ్డి వాముల్లో మేత తీసి పశువులకు వేసేలోపే మంగళవారం ఎడతెరిపి లేని వర్షానికి తడిసిపోతుందని అన్నారు. పశువులు జీవాలకు చావిడిలే లేని రైతులు, పోషకుల పరిస్థితి మరింత దిగజారుడుతనంగా ఉంది. రాత్రిం బవళ్ళు వర్షాలకు బయటే ఉండటంతో పశువులు చలికి వణికిపోతున్నాయి. గ్రాసం వేసిన వర్షాలకు తడిసిపోతూ జీవాలు, పశువులు మేయలేని పరిస్థితి ఏర్పడింది. వర్షాలు తగ్గుముఖం పడితే కానీ పశుపోషకులు, గొర్రెల కాపరుల కష్టాలు తీరవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముసురుకు చాలీచాలని గ్రాసంతో బక్క చిక్కి పోయినాయని తెలిపారు. వర్షాలకు పశువులు జీవాలకు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజులు తుఫాను ప్రభావం ఉందని వాతావరణ శాఖ చెప్పటంతో పశువులు, జీవాలను కాపాడుకోవటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. నిల్వ ఉన్న గ్రాసాన్ని ఎలాగోలా వీలు చిక్కినప్పుడల్లా గొర్రెలు పశువులకు వేస్తూ దానా పెడుతున్నారు.

వర్షంలో తడుస్తున్న పశువులు

వాహనాలు బహిరంగ ప్రదేశాల్లో నిలుపరాదు

ప్రజాశక్తి - బట్టిప్రోలు

తుఫాను అధిక వర్షాల కారణంగా వాహన చోదకులు తమ ద్విచక్ర వాహనాలు బహిరంగ ప్రదేశాల్లో నిలుపరాదని ఎస్ఐఎం శివయ్య సూచించారు. అవసరమైతే తప్ప ఏ ఒక్కరు వాహనాలతో బహిరంగంగా తిరగరాదని తెలిపారు. ఈదురు గాలులకు విరిగి పడుతున్న దృష్ట్యా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సహాయక చర్యలు చేపట్టేందుకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం సిద్ధం చేసిందని, ప్రజలంతా సురక్షితంగా గృహాల నుండి బయటికి వెళ్ళరాదని చెప్పారు.

గుంతలు పడిన గురుకుల పాఠశాలకు వెళ్లే రహదారి

గుంతల మయమైన రహదారి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు వెళ్లే రోడ్డు గుంతల మయమైంది. ఆ గుంటల్లో వర్షపు నీరు నిండింది. రోజుల తరబడి నీళ్లు ఉంటున్నాయి. పాదచార్లు పాఠశాలకు నడచి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు ఈ గుంటలు చూస్తూనే ఉన్నారు. కానీ ఆ గుంటలను పూడ్చడానికి గాని, మరమత్తులు చేయించడానికి గాని చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఆ గుంటల్లో దోమలు పెరుగుతున్నాయి. దోమలు కుడితే అనారోగ్యం పాలు అయ్యే ప్రమాదం ఉంది. కనుక సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని పాఠశాలకు వెళ్లే మార్గంలో గుంటలు పూడ్చించి వర్షపు నీరు నిలవకుండా చేయాలనే విద్యార్థులు, తల్లి దండ్రులు కోరుతున్నారు.

ప్రజలను తరలించేందుకు ఆర్‌టిసి బస్సులు

ప్రజాశక్తి - బాపట్ల

మొంథా తుఫాను దృష్ట్యా మండలంలో తుఫాను తాకిడికి గురయ్యే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధం చేశామని తహశీల్దారు షేక్ సలీమా తెలిపారు. మండలంలో 21 సచివాలయాల పరిధిలో 36 పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మధ్యాహ్నం 2గంటల వరకు వెయ్యి మందిని తరలించమన్నారు. పునరావాస కేంద్రాల్లో అవసరమైన త్రాగునీరు, ఆహారం అందజేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. మరుగుదొడ్ల సౌకర్యం కల్పించామని తెలిపారు. తుఫాను పరిస్థితులు ఎదుర్కొనేందుకు రెవిన్యూ, రెవిన్యూ పోలీసు, ఇతర శాఖల అధికారులు విధుల్లో ఉన్నారన్నారు. ఈపాటికే ఎన్‌డిఆర్ఎఫ్ బృందాన్ని సూర్యలంకలో సిద్ధంగా ఉంచామని అన్నారు. సూర్యలంకలోని గిరిజనులకు అక్కడి తుఫాను రక్షిత భవనంలో ఆశ్రయం కల్పించామన్నారు. ఈదురు గాలులు ఉధృతమై విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే జనరేటర్లను సైతం సిద్ధంగా ఉంచామన్నారు. కలెక్టర్ వినోద్ కుమార్, ఆర్డిఓ పి గ్లోరియా సూచనల మేరకు తుఫాను విపత్తు పరిస్థితులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ప్రజలను తరలించేందుకు సిద్ధంగా ఉన్న బస్సులు

రైల్వే అండ్‌పాస్‌లో నీటిని తొలగించాలి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువు గ్రామ ప్రవేశ మార్గంలోని రైల్వే అండర్ పాస్‌లో ఇటీవల కురుస్తున్న వర్షాలకు వరద నీరు చేరి వాగును తలపిస్తోంది. దీంతో ప్రజలు, వాహనదారులకు రాకపోకలకు ఆటంకంగా మారింది. రైల్వే అండర్ పాస్‌ను ఏడేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఓ మోస్తరు వర్షాలు కురిసినా ఇండ్లలోని వాడకపు నీరు, గ్రామంలోని డ్రైనేజీ నీరు, వ్యర్థాలు అండర్ పాస్‌లోకి చేరి ఎటు పోయే దారి లేక స్తంభించింది. దీంతో పొలాలకు పోయేవారికి, బస్టాండ్ సెంటర్‌కు చేరే ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. అండర్ పాస్ నిర్మించినప్పుడు ప్రజలు తమ ఇబ్బందులను రైల్వే ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు పరిష్కారం కాలేదు. ఇటీవల రైల్వే సహాయక ఇంజనీర్ శ్రీనివాస్, సెక్షన్ సీనియర్ ఇంజనీర్లు రామకృష్ణ, గఫూర్ గ్రామస్తులతో కలిసి అండర్ పాస్ మార్గాన్ని పరిశీలించారు. నీటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. కానీ సమస్య పరిష్కారం కాకపోవడంతో టిడిపి నాయకులు ఆలూరి శ్రీనివాసరావు గుంటూరులోని రైల్వే అదనపు డిఆర్ఎం రమేష్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

వెల్లలచెరువు రైల్వే అండర్ పాస్ కింద చేరిన వరద నీరు

బాధితులకు ఆహారం వడ్డిస్తున్న సిబ్బంది

పునరావాస కేంద్రానికి తరలింపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

తుఫాను కారణంగా మండలంలోని ఐలవరం జెడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో భట్టిప్రోలు, ఐలవరం గ్రామాల నుండి 132 మందిని చేర్చినట్లు తహశీల్దారు ఎం శ్రీనివాసరావు తెలిపారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పూరి గుడిసెలు, తాటాకు ఇల్లు ఉన్న వారిని ముందస్తు చర్యగా సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలిపారు. వారికి ఆహారం, త్రాగునీరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్తు కొరకు జనరేటర్ వంటి వసతులను కల్పించామని తెలిపారు. మండలంలో పునరావాస కేంద్రానికి భట్టిప్రోలు నుండి 21 మందిని తరలించినట్లు వివరించారు. మిగిలినవారు గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల నుండి నిరుపేద బాధ్యత కుటుంబాలను ఈ శిబిరానికి తరలించినట్లు వివరించారు. బాగాలేని వారికి అవసరమైన వైద్య సేవలు అధికారుల సిద్ధం చేసినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాన్ని వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు, భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య సిబ్బందితో పర్యవేక్షించారు.

రోడ్డుపై విరిగి పడిన చెట్లు

ప్రజాశక్తి - అమృతలూరు

తుఫాన్ తీవ్రతకు అమృతలూరులో పాంచాళవారం రోడ్డులోని ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో ఈదురు గాలులకు భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డంగా కూలిపోయాయి. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ దేవరకొండ రాము యుద్ధ ప్రాతిపదికన సిబ్బందితో చెట్లు తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. మండలంలోని గ్రామాల్లో గాలులకు భారీ వృక్షాలు విరిగిపడి రహదారిపై రాకపోకలకు ఆటంకంగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తొలగించారు. భట్టిప్రోలు, వెల్లటూరు రహదారి మార్గంలో చెట్లు విరిగి పడిపోవడంతో ట్రాఫిక్కుకు అంతరాయం కలిగింది. మండలంలోని ఐలవరం ఎస్సి కాలనీకి వెళ్లే రహదారిలో చెట్టు విరిగిపడిపోవడంతో పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు తక్షణమే స్పందించి తొలగించారు. ఈదురు గాలులకు చెట్లు విరిగిపడే ప్రమాదం ఉన్నందున వాహనదారులు వర్షం, గాలుల సమయంలో ప్రయాణం చేయవద్దని సూచించారు.

ప్రజలకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పోలూరు, వింజనంపాడు, కుమ్మరిపాలెం (చిలుకూరివారిపాలెం) గ్రామాల ప్రజలు వర్షాలు వచ్చిన ప్రతిసారి ఇతర గ్రామాలతో పాటు పక్కనే ఉన్నచిలకలూరిపేట పట్టణంతోనూ సంబంధాలు తెగిపోతున్నాయి. ఎక్కడికీ వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. మొంథ తుఫాన్ కారణంగా పోలూరు వాగు పొంగింది. కుమ్మరిపాలెం, చిలుకూరివారిపాలెం మధ్య యద్దనపూడి వంతెన మీదుగా పారుతుంది. పోలూరు వాగు తోపాటు తొండి వాగు సప్టాపై ప్రాహిస్తుండటంతో ఆయా గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గత వారం రోజులుగా గ్రామం నుండి ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని పోలూరుకు చెందిన వై సాంబశివరావు పేర్కొన్నారు. ఈ వాగు వచ్చినప్పుడు గతంలో కొందరు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా తమ గ్రామ సమస్య పట్టించుకున్న నాధుడు లేరని అన్నారు. వర్షం వస్తే పిల్లలకు కాలేజీలు, పాఠశాలకు వెళ్లే దారిలేక సెలవు పెట్టాల్సి వస్తుందని, లేక తిమ్మారాజుపాలెం మీదగా తిరిగి నడచి వెళ్ళాలని తెలిపారు. చిలుకూరివారిపాలెంకు చెందిన మాజీ వార్డు సభ్యుడు జిల్లెలమూడి హరిబాబు మాట్లాడుతూ వాగు సమస్య చాలా కాలం నుండి ఉందని అన్నారు. కుమ్మరపాలెం, వింజనంపాడు మధ్య గతంలో తక్కువ ఎత్తులో చిన్న చప్ట ఉండేదని, అది పడిపోవడంతో కొంచం ఎత్తు పెంచి చప్ట నిర్మించారని తెలిపారు. అది కూడ మునిగి ఇతర ప్రాంతాలకు వెళ్లలేని పరిస్థితి ఉందని అన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు.

లోతట్టు ప్రాంతాలలో ప్రజలను

పునరావాస కేంద్రాలకు తరలింపు

- సురక్షిత ప్రాంతాలకు 5,407 మంది నిర్వాసితులు
- గర్భిణులు ప్రభుత్వ వైద్యశాలలకు తరలిస్తున్న అధికారులు

పునరావాస కేంద్రంలో భోజనం చేస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం ముమ్మరంగా చర్యలు చేపట్టింది. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల నుంచి 5,407 మంది నిర్వాసితులను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. వీరికి జిల్లాలో 119 పునరావాస కేంద్రాలలో ఆశ్రయం కల్పించారు. లోతట్టు ప్రాంతాలలోని గర్భిణులను యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ వైద్యశాలలకు తరలించాలని జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌తో కలసి అధికారులతో మంగళవారం ఆయన సమీక్షించారు. 15 రోజుల్లో కాన్పు జరిగే 47 మంది గర్భిణులను ప్రభుత్వ వైద్యశాలలకు తరలించగా, మరో 87 మంది గర్భిణీలను ప్రైవేట్ వైద్యశాలలకు తరలించామన్నారు.

దెబ్బతిన్న రహదారులు

తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు రెండు గ్రామాలలో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. బల్లికురవ మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామాల మధ్య రహదారిలో కల్వర్టు కుంగిందన్నారు. కారంచేడు మండలం, కేశవరపాడు-తిమిడిపాడు ఆర్ అండ్ బి రహదారి 50 అడుగుల మేర ధ్వంసమైందన్నారు. ఆ మార్గంలో వాహనాలను దారి మళ్లించామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ప్రాణ, ఆస్తి నష్టం జరగనీయొద్దు..

తుపాను దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియ

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

మొంథా తుపాను దాటికి బాపట్ల జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తుపాను దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి, ఏపీ చేనేత జౌళి శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియ ఆదేశించారు. బాపట్ల జిల్లాలో మంగళవారం ఆయన పర్యటించారు. భారీ వర్షాలకు ఉదతంగా ప్రవహిస్తున్న హైదరిపేటలోని నల్లమడ కాల్వను పరిశీలించారు. కాల్వ పరివాహక ప్రాంతం వాసులను సురక్షిత ప్రాంతానికి తరలించాలని సూచించారు. పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులంతా చక్కని ప్రణాళికతో ముందుకు సాగడంపై అభినందించారు. పంట కాల్వల ప్రవాహంతో ప్రజలకు ఎలాంటి నష్టం లేకుండా చూడాలన్నారు.తుపానును ఎదురుకోవడానికి సమగ్ర ప్రణాళికతో ముందస్తుగా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఆయన వెంట జల వనరుల శాఖ జిల్లా అధికారి అబూతలీమ్, జెఈ సునీత, తదితరులు ఉన్నారు.

జోనల్ స్పెషల్ ఆఫీసర్ సిసోడియా సమీక్ష

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాపై 'మొంథా' తుపాన్ ప్రభావాన్ని సీనియర్ ఐఏఎస్ అధికారి, జోనల్ స్పెషల్ ఆఫీసర్ సిసోడియా సమీక్షించారు. మంగళవారం ఒంగోలు వచ్చిన ఆయన ప్రకాశం భవనంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కలెక్టర్, ఎస్పి, సంయుక్త కలెక్టర్లతో కలిసి అధికారులతో చర్చించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్ సిసోడియాను కలిశారు. అనంతరం సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెంలో ఆర్‌పి సిసోడియా పర్యటించారు.

రైతుల కష్టంపై తుపాన్ పంజా

- 8150 హెక్టార్లలో మునిగిన పంటలు
- ప్రభుత్వానికి ప్రాథమిక పంట నష్ట అంచనాలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

'మొంథా' తుపాన్ రైతుల కష్టంపై పంజా విసిరింది. తుపాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలతో 8150.2 హెక్టార్లలో రైతులు సాగు చేసిన వివిధ పంటలు నీటమునిగాయి. మరో రెండు రోజులు ఇదేవిధంగా వర్షాలు కురిస్తే పంటలు మొత్తం ధ్వంసమైనట్లే.. పంట పొలాలలో నీరు నిల్వ ఉండటంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. పంటల నష్టాలపై జిల్లా అధికారులు ప్రాథమిక అంచనాలు ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపించారు.

జిల్లాలో మొంథా తుపాన్ కారణంగా కురిసిన భారీవర్షాలతో రైతులు వేసి పంటలు నీట మునిగాయి. ఆరుగాలం కష్టించిన రైతు కష్టం నీటిపాలైంది. భారీ వర్షాలతో 8150 హెక్టార్లలలో పంటలు నీటమునిగాయి. పత్తి, సజ్జ పంటలు ఎక్కువగా నీటమునిగాయి. ఇందులో జొన్న 5.42 హెక్టార్లు, సజ్జ 1771 హెక్టార్లు, మొక్క జొన్న 124.06 హెక్టార్లు, పత్తి 6178 హెక్టార్లు, వేరుశనగ 9.70 హెక్టార్లు, వరి 62 హెక్టార్ల పంట నీట మునిగింది. జిల్లాలోని 23 మండలాలలోని 160 గ్రామాలలో 9322 మంది రైతులు నష్టపోయారు. మార్కాపురం మండలంలో అత్యధికంగా 3260 మంది రైతులు, పెద్దారవీడులో 1309, వెలిగండ్లలో 1278 మంది రైతులు, రాచర్ల మండలంలో 425 మంది రైతులు నష్టపోయారు. ఆయా మండలాలలో జరిగిన పంట నష్టాలపై ప్రాథమిక అంచనాలను జిల్లా వ్యవసాయ అధికారులు కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు.

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బాపట్ల జిల్లాలో తుపాను ప్రభావం వల్ల నష్టం జరగకుండా తీసుకోవలసిన చర్యలు,చేపట్టవలసిన సహాయక చర్యల గురించి అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ జిల్లాలో రాబోయే 24 గంటలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సమావేశంలో తుఫాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్‌రెడ్డి, కలెక్టర్ వి.వినోద్‌కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రాంతాలకు తరలించాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

పంట కాల్వల పరివాహక ప్రాంతాల్లో నివాసముండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాపట్లలోని నల్లమడ(నాగరాజు కాల్వ), తూర్పు తుంగభద్ర కాల్వలు, పరివాహక ప్రాంతాలను జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కలిసి మంగళవారం పరిశీలించారు. మొంథా తుపాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున పంట కాల్వలకు భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. నీటి ప్రవాహంతో పరివాహక ప్రాంతాలలో నివాసముంటున్న గహాలలోకి వరద నీరు రాకముందే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఆయన వెంట జలవనరుల శాఖ అధికారి అబూతలీమ్, ఉపకార్య నిర్వాహక ఇంజినీర్ ఇంకొల్లు ధనలక్ష్మి, జేఈ సునీత తదితరులు ఉన్నారు.

తుపానుపై అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు

ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మొంథా తుపానుకి సంబంధించి సోషల్ మీడియా ప్లాట్‌ఫాం మరియు వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు సమాచారం, రూమర్లు లేదా భయాందోళన కలిగించే పోస్టులు పెట్టరాదని, అటువంటి తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేసినా లేదా ఫార్వర్డ్ చేసినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు.

ప్రత్యేక అధికారుల నియామకం

తుపాను ప్రభావం దష్ట్యా సముద్ర తీర ప్రాంత మండలాలైన సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి మండలాలకు ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, కొత్తపట్నం, ఒంగోలు మండలాలకు ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, నాగులుప్పలపాడు మండలాలకు దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణను ఇంచార్జి గా నియమించటం జరిగిందన్నారు.

ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ యంత్రాంగం ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకూడదనే ముఖ్య ఉద్దేశంతో తగిన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలోనైన ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని విధాల సంసిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు ఏదైనా ఇబ్బంది ఎదురైనా లేదా పోలీస్ శాఖ సహాయం అవసరమైనపుడు 8333813228 నంబర్‌కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

అసత్య ప్రచారాలను నమ్మొద్దు

మొంథా తుఫాన్ గురించి సోషల్ మీడియా వేదికలో వస్తున్న అసత్య ప్రచారాలను, వదంతులను లేదా భయాందోళన కలిగించే పోస్టులను నమ్మవద్దని, అలాంటి విషయాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే లేదా ఫార్వర్డ్ చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

ప్రజలకు అందుబాటులో కంట్రోల్‌రూమ్

ఎస్పీ బి. ఉమామహేశ్వర్

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

మొంథా తుఫాన్ నేపథ్యంలో బాపట్ల పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటైన కంట్రోల్ రూమ్, పోలీస్ శాఖలోని అన్ని విభాగాలు, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది, మెరైన్ పోలీసులు, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు కావలసిన సమాచారాన్ని సేకరించి అవసరం ఉన్న ప్రదేశాలకు ఆ సమాచారాన్ని చేరవేసేలా సహాయక చర్యలను వేగవంతం చేస్తుందని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ ఫైర్, ఆర్ అండ్ బి, ఐసిడిఎస్, మెడికల్, రెవిన్యూ వంటి శాఖలతో సమన్వయం చేసుకుంటూ రెండు షిఫ్టుల్లో 24 గంటలు పనిచేస్తాయని అన్నారు. 8333813228 నంబర్‌కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.అదేవిధంగా చీరాల, బాపట్ల, రేపల్లె సబ్‌డివిజన్‌ల పరిధిలో నిజాంపట్నం, సూర్యలంక వద్ద కూడా నోడల్ అధికారులను నియమించి కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఒంగోలు నగరం జలమయం

- పొంగిన కాలువలు
- మునిగిపోయిన ప్రధాన వీధులు
- రోడ్లపై మూడు అడుగుల మేర వర్షపు నీరు
- అల్లాడుతున్న నగర ప్రజలు

నగరంలో పర్యటిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఒంగోలు నగరం జలమయమైంది. వర్షపు నీరు మురుగునీటి కాల్వలోకి చేరడంతో అవి పొంగి పొర్లాయి. ప్రధాన వీధుల్లో మూడు అడుగుల మేర నీరు నిలిచిపోవడంతో నగర ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. నగరంలోని పలు వీధులలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఒంగోలు అంబేద్కర్ భవన్ సమీపంలో అన్న క్యాంటీన్ వద్ద విద్యుత్ స్తంభం విరిగిపడడంతో ప్రజలు రాకుండా అక్కడ పోలీస్ అధికారులు కంచెను ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో నగరం కాసేపు అంధకారమైంది. ఒంగోలు నగరం జలమయం కావడంతో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, మేయర్ గంగాడ సుజాత, ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పర్యటించి.. పరిస్థితిని పరిశీలించారు.

ఒంగోలులో కర్నూల్‌రోడ్డులో..

నగరంలో పర్యటించిన ఎస్పీ, ఎమ్మెల్యే

తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఒంగోలు నగరం జలమయం కావడంతో ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పలు కాలనీలో పర్యటించారు. భారీవర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని తుఫాను తగ్గేంత వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా ఆర్టీసీ బస్టాండ్, సోనియా నగర్ కాలనీ, శ్రీరామ్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి వర్ష పరిస్థితిని అధికారులతో సమీక్షించారు. సోనియా గాంధీ నగర్‌లో వరద ప్రవాహాన్ని పీటీసీ కార్యాలయంలో నుండి శ్రీరాం కాలనీ మీదగా పోవటానికి జేసీబీలతో డివైడర్లను పూర్తిగా తొలిగించారు. నేతాజీ నగర్‌లో ప్రజలను పునరావాస కేంద్రాల్లో తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు, ఒంగోలు అర్బన్ తహశీల్దార్ పి.మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

ఒంగోలులో బిఎంసి వద్ద రోడ్డుపై నీళ్లలో పడిపోయిన ఓ మహిళ